క్లుప్తంగా

నెట్టికంటుడి సేవలో ఎమ్మెల్యే శంకరనారాయణ


శంకరనారాయణ దంపతులకు స్వామివారి ఆశీర్వచనాలను అందజేస్తున్న అర్చకులు

గుంతకల్లు రూరల్: పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ శనివారం కుటుంబ సమేతంగా కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే శంకరనారాయణ దంపతులకు ఆలయ ఈఓ డీ.వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు, వేద పండితులు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల తర్వాత స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

అంబేడ్కర్‌కు ఘన నివాళి


అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

గుడిబండ: అంబేడ్కర్ ఆశయాలను సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే తిప్పేస్వామి పేర్కొన్నారు. శనివారం రాళ్లపల్లి అంబేడ్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారతరత్న బీ.ఆర్. అంబేడ్కర్ 132వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేడ్కర్ దళితుల ఉన్నతి కోసం, సమానత్వం కోసం పనిచేస్తూనే భారతదేశ ప్రయోజనాల కోసం ఎంతగానో శ్రమించారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు భూతరాజు, రాళ్లపల్లి సర్పంచ్ లక్ష్మీనారాయణ, సింగల్‌విండో అధ్యక్షుడు చంద్రశేఖర్, ఎంపీటీసీ సురేష్, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ రమేష్, గిరిధర్, హనుమంతరాయప్ప, పాతయ్య, ప్రకాష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

మడకశిరరూరల్: మండల పరిధిలోని పత్తికుంటలో శనివారం టీడీపీ, కాంగ్రెస్ పార్టీలను వీడి రంగప్పతో పాటు మరికొందరు ఎమ్మెల్యే తిప్పేస్వామి సమక్షంలో పలువురు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సంక్షేమ పాలనకు ఆకర్షితులైన పార్టీలోకి చేరామన్నారు.

రక్తహీనతపై అవగాహన


గర్భిణులకు అవగాహన కల్పిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌ఓ క్రిష్టారెడ్డి

లేపాక్షి: లేపాక్షిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు రక్తహీనతపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్‌వీ.క్రిష్టారెడ్డి శనివారం అవగాహన కల్పించారు. రక్తహీనత వలన కలిగే అనర్థాలు, రక్తహీనత నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రక్తహీనతకు చెక్‌పెట్టేలా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ డాక్టర్ క్రిష్ణయ్య, సీడీపీఓ రెడ్డిరమణమ్మ, వైద్యాధికారులు వెంకటచిరంజీవి, రాజ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎద్దులబండిని ఢీ కొన్న లారీ


ప్రమాదంలో దెబ్బతిన్న ఎద్దులబండి

సోమందేపల్లి: మండలంలోని వెలుగు మాకులపల్లి క్రాస్ వద్ద జాతీయ రహదారిపై ఎద్దులబండిను లారీ ఢీ కొన్న సంఘటన శనివారం చోటు చేసుకుంది. అదే గ్రామానికి చెందిన సంజీవప్ప తన ఎద్దుల బడిలో ఇసుకలోడుతో సోమందపల్లికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. అనంతపురం వైపు నుంచి బెంగళూరు వెళ్లే లారీ ఢీ కొనడంతో సంజీవప్పకు తీవ్ర గాయాలయ్యాయి. ఎద్దులకు స్వల్పగాయాలు కాగా ఎద్దుల బండి పూర్తిగా ధ్వంసమైంది. అయితే ప్రమాదానికి కారమైన లారీ ఆపకుండా వెళ్ళడంతో పోలీసులు వెంబడించి బాగేపల్లి టోల్‌గేట్ వద్ద పట్టుకున్నాడు. క్షతగాత్రుడిని చికిత్స కోసం హిందూపురం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఎవరికీ డబ్బులివ్వొద్దు

రొద్దం: పీఎం సీసీ కిసాన్ అన్మోల్ క్యాంటీన్ కార్డు పథకంలో రైతులు చేరాలని వ్యవసాయశాఖ అధికారుల పేరు చెప్పి రైతుల వాటాగా కొందరు నగదు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఏఓ నివేదిత ఒక ప్రకటనలో తెలిపారు. అయితే తమకు ఆ పథకం ఉందన్న సమాచారం కూడా లేదన్నారు. రైతుల వద్ద తమ పేరు చెప్పి రైతుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని తమ తెలిసిందన్నారు. ఇప్పటి దాకా అలాంటి ఆదేశాలు ఏవీ తమకు రాలేదన్నారు. ఎవరైనా వచ్చి డబ్బులు కట్టాలని తమ పేరు చెప్తే సమాచారం ఇవ్వాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో ఈద్ ఉల్ ఫితర్

- ఈద్గా, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు
- కొన్నిచోట్ల ర్యాలీ నిర్వహించిన ముస్లింలు
- మంచితనం, దానధర్మాలతో ముందుకు సాగాలని మత పెద్దల సూచన


హిందూపురం: ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఏపీ ఆగ్రోస్ చైర్మన్ నవీన్‌నిశ్చల్


గోరంట్ల: ఈద్గా మైదానంలో జరిగిన ప్రార్థనలకు పెద్ద సంఖ్యలో హాజరైన ముస్లింలు


అమరాపురం: మండల కేంద్రంలో ర్యాలీగా ఈద్గా మైదానానికి వెళుతున్న ముస్లింలు

పవిత్ర రంజాన్ పండుగను ముస్లింలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల్లోని అన్ని ప్రాంతాల్లోని ఈద్గా మైదానాలు, దర్గాలు, మసీదుల్లో శనివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మంచితనం, దానధర్మాలను కొనసాగిస్తూ అల్లాహ్ కృపను పొందాలని మత పెద్దలు సూచించారు.

హిందూపురం: రంజాన్ పండుగను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఆల్‌హిలాల్, నింకంపల్లి, ముక్కిడిపేట, మేళాపురం తదితర ఈద్గా మైదానాల్లో శనివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం మతపెద్దలు మౌలానా అబ్దుల్ మన్నన్ ప్రసంగిస్తూ అల్లా దృష్టిలో అందరూ సమానులేనన్నారు. మంచితనం, దానధర్మాలు (జకాత్) నిత్యజీవితంలో ప్రతి ఒక్కరూ పాటించాలని చెప్పారు.

కూల్‌డ్రింక్స్ పంపిణీ

స్థానిక ఆల్ హిలాల్ ఈద్గా మసీదు వద్ద ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో ప్రత్యేక స్వాగత తోరణం ఏర్పాటు చేశారు. నమాజ్ అనంతరం ఈద్గా నుంచి బయటకు వచ్చిన ముస్లింలకు వైఎస్సార్‌సీపీ నాయకుడు కట్లా బాషా ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వేలాదిమందికి కూల్‌డ్రింగ్స్, చల్లటి పానీయాలను పంపిణీ చేశారు.

ప్రత్యేక ప్రార్థనలలో ప్రముఖులు

ఈద్గాలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ నవీన్‌నిశ్చల్, మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మన్ జబీవుల్లా, కౌన్సిలర్లు ఇర్షాద్ అహ్మద్, ఆసీఫ్‌వుల్లా, నాయకులు దాదు, చాంద్‌బాషా, ఇలియాజ్, రహమత్, కొటిపి హనుమంతరెడ్డి, నజీర్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు. మతపెద్దలు, ముస్లిం కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు ఈద్గా మైదానంలో ప్రార్థనలు చేసి ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. వన్‌టౌన్ సీఐ ఈరన్న ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

పెనుకొండ రూరల్: మండలంలోని గుట్టూరు, చంద్రగిరి గ్రామాల్లో శనివారం ముస్లింలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. మత పెద్దలు బషీర్‌సాబ్, రహమతుల్లా, రిజ్వాన్, నజీర్, ఇషాఖ్, మహబూబ్‌బాషా తదితరులు తెలిపారు.

పావగడ: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక ఈద్గా మైదానంలో శనివారం ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తహసీల్దార్ సుజాత ముఖ్య అతిథిగా హాజరై ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

మడకశిర: మడకశిర పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా రంజాన్ పర్వదినాన్ని ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలో ముస్లింలు మసీదు నుంచి ర్యాలీగా ఈద్గా మైదానానికి చేరుకున్నారు. ఈద్గా మైదానంలో సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్నారు. పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

లేపాక్షి: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఈద్గామైదానంలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. ఈద్ ముబారక్ అంటూ ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

పరిగి: రంజాన్ పండుగను మండలంలో ముస్లింలు పండగను ఘనంగా జరుపుకున్నారు. శనివారం ఉదయమే ముతవల్లీలు, మత పెద్దల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల మసీదులు, ఈద్గా మైదానాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

గోరంట్ల: మండలం వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లో శనివారం రంజాన్ పండుగను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. గోరంట్ల పట్టణంలో పెద్ద సంఖ్యలో ఆయా మసీదులు, ఈద్గా వద్దకు చేరుకొని ప్రార్థనలు చేశారు. ఈద్గ నుంచి నేరుగా ముస్లిం శ్మశాన వాటిక వద్దకు వెళ్లి చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

గుడిబండ: రంజాన్ పండుగను పురస్కరించుకొని మండల పరిధిలోని గుడిబండ, కొంకల్లు, రాళ్లపల్లి, హంసేస్‌పురం గ్రామాల్లో ఉన్న మసీదుల్లో శనివారం ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

రొద్దం: మండల కేంద్రంలోని జామియ మసీదు నుంచి పావగడ – పెనుకొండ ప్రధాన రహదారి పక్కనున్న ఈద్గా మైదానంలో శనివారం రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. కార్యక్రమంలో ముస్లింలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అమరాపురం: మండలంలో రంజాన్ పండుగను ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా స్థానిక జామియా మక్కా మసీదుల నుంచి స్థానిక వైఎస్సార్ సర్కిల్‌లో ఉన్న ఈద్గా మైదానానికి ముస్లింలు ర్యాలీగా చేరుకున్నారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వి.అగ్రహారం, హేమావతి, బసవనపల్లి, హెచ్‌బీఎస్ కాలనీల్లోనూ ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి.

రొళ్ల: మండల కేంద్రం రొళ్లతో పాటు దొడ్డేరి, రత్నగిరి, ఆవినకుంట, గొట్టుగుర్కి, హెచ్‌టీ హళ్లి, బీజీ హళ్లి, హొట్టేబెట్ట, తూబినకుంట, ఎం.రాయాపురం తదితర గ్రామాల్లో శనివారం రంజాన్ వేడుకను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ఈద్గా, మసీదుల్లో ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు.

సోమందేపల్లి: మండలంలోని బ్రాహ్మణపల్లి, సోమందేపల్లి, పత్తికుంటపల్లి గ్రామాల్లో శనివారం రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. మసీదుల వద్ద నుంచి ప్రదర్శనగా ఈద్గా మైదానాలకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలో ముస్లింలు పాల్గొన్నారు. రంజాన్ విశిష్టతను ఖుద్బా చదివి ఇమామ్‌లు వివరించారు.


రొళ్ల: ఈద్గా మైదానంలో ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు


పరిగి: ఈద్గా మైదానంలో ప్రార్థనలు చేస్తున్న దృశ్యం


పెనుకొండ: ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ

అందరికీ మంచి జరగాలి

- ఎమ్మెల్యే శంకరనారాయణ

పెనుకొండ: ప్రజలందరికీ మంచి జరగాలని అల్లాహ్‌ను ప్రార్థించినట్లు ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ పేర్కొన్నారు. పట్టణంలోని ఈద్గా మైదానంలో శనివారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లింలు ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మతపెద్దలు రంజాన్ విశిష్టతను వివరించారు. ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శంకరనారాయణ ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.


హిందూపురం: ఈద్గా మైదానంలో మతపెద్దలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తున్న చైర్‌పర్సన్ ఇంద్రజ, వైఎస్సార్‌సీపీ నాయకులు


హిందూపురం: కూల్‌డ్రింక్స్ పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


పెనుకొండ రూరల్: గుట్టూరులో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు


పావగడ: మాట్లాడుతున్న తహసీల్దార్ సుజాత


రొద్దం: ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు


సోమందేపల్లి: ప్రసంగిస్తున్న మత పెద్ద

సంక్షేమ పాలనకే ప్రజల దీవెనలు

- ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి

మడకశిరరూరల్: 'ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పరిపాలనలో ప్రజలకు మంచి జరుగుతోంది. సంక్షేమ పథకాల అమలుపై ప్రజలంతా సంతోషంగా ఉన్నారు. మరోసారి జగనన్నకే ప్రజలు దీవెనలు అందిస్తారు' అని ఎమ్మెల్యే తిప్పేస్వామి తెలిపారు. మండల పరిధిలోని వైబీహళ్లి గ్రామ సచివాలయం పరిధిలోని పత్తికుంట, జాడ్రపల్లి గ్రామాల్లో శనివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పరిపాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు.స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా పరిష్కరిస్తామన్నారు. బోరులో నీరు రాకపోతే కొత్త బోరు వేయిస్తామన్నారు. సీసీ రోడ్లుతో పాటు జాడ్రపల్లి రోడ్డును బాగు చేస్తామన్నారు. టీడీపీ నాయకుల అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు దక్కకుండా చంద్రబాబు నీచ రాజకీయాలకు చేస్తున్నారని మండిపడ్డారు. వైఎస్ జగన్ పరిపాలనలో అన్ని వర్గాల ప్రజల సంతోషంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నళిని, ఎంపీపీ కవిత, జెడ్పీటీసీ సరోజమ్మ, మాజీ సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు రామిరెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్ నాగరాజు, వైస్ ఎంపీపీలు శ్రీరామరెడ్డి, ఎస్ఎస్ మూర్తి, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి మంజునాథ్, మండల జేసీఎస్ కన్వీనర్ నాగేంద్రయాదవ్, పంచాయతీ కన్వీనర్ బాలకృష్ణారెడ్డి, వివిధ కమిటీల నాయకులు సత్యనారాయణ, జమ్మానిపల్లి మూర్తి, రంగనాథ్, నాగభూషణరెడ్డి, నరేష్‌రెడ్డి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.


పత్తికుంటలో లబ్ధిదారుడికి బుక్‌లెట్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

ఊరూరా 'జగనన్నే మా భవిష్యత్'


అమరాపురం: పీ శివరంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం


పరిగి: మోదాలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

పెనుకొండ రూరల్: మండలంలోని గొల్లపల్లి, కురుబవాండ్లపల్లి, వీజీ పాళ్యం, గుట్టూరు, నాగళూరు గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వైఎస్సార్‌సీపీ నాయకులు వివరించారు. కార్యక్రమంలో నాయకులు ప్రకాష్‌రెడ్డి, శంకరరెడ్డి, నాగభూషణ, పురుషోత్తంరెడ్డి, ఆదినారాయణ, నారాయణస్వామి, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం: మండలంలోని గ్రామ సచివాలయం పరిధిలోని గ్రామాల్లో శనివారం జోరుగా జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం జరిగింది. గ్రామాల్లో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, నాయకులు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించి వారి అనుమతిలో మా నమ్మకం నువ్వే జగనన్న స్టిక్కర్లను ఇళ్లకు అతికించారు.

పరిగి: మండలంలోని వివిధ గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణుల ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం జరిగింది. పరిగి, మోదా, కాలువపల్లి తదితర పంచాయతీల్లోని గ్రామాల్లో ప్రతి గడపకూ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. కాలువపల్లిలో ఎంపీటీసీ చిక్కన్న, వైస్ సర్పంచ్ గిరి, డీలర్ అంజి, గంగాధర్, ముద్దయ్య, వార్డు మెంబర్ శంకర్, మోదాలో ఎంపీటీసీ అంజి, మోహన్, మంజు, నాగరాజు, నారాయణస్వామి పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ధరిత్రీ దినోత్సవం

పరిగి: మండలంలోని కొడిగెనహళ్లి ఏపీఆర్ఎస్‌లో ప్రిన్సిపల్ ఎన్వీ మురళీధర్‌బాబు ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ ధరిత్రీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తహసీల్దారు సౌజన్యలక్ష్మీ చేతుల మీదుగా పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటి, నీటిని పోశారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. మొక్కలే అన్ని రకాల జీవరాశులకు మూలాధారమన్నారు. కార్యక్రమంలో ప్రముఖ పర్యావరణవేత్త, భాస్కర్‌రెడ్డి, క్లాసికల్ చతుర్వేది, ఉపాధ్యాయులు మోకా ప్రజ్వల్, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న తహసీల్దారు సౌజన్యలక్ష్మీ

ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

హిందూపురం టౌన్: స్థానిక బాలాజీ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని సూగూరు ప్రాంతంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. సూగూరులోని ప్రాథమిక పాఠశాల పరిసరాలు, సప్పలమ్మ ఆలయం, ఆంజనేయస్వామి దేవాలయం పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం స్థానికులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ పీఓలు చంద్రశేఖర్, భాస్కర్, నాగేంద్ర, బాలకృష్ణ, రామకృష్ణ, వలంటీర్లు పాల్గొన్నారు.

మహాలక్ష్మికి ప్రత్యేక పూజలు

రొళ్ల: రత్నగిరి కొల్హాపురి మహాలక్ష్మీదేవిని శనివారం సాయంత్రం మడకశిర సెబ్ సీఐ భార్గవరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ అర్చకుడు జ్ఞానేంద్రబాబు తీర్థప్రసాదాలను అందజేశారు. సెబ్ సీఐ భార్గవరెడ్డిని రాజవంశీకుడు రంగప్పరాజు సన్మానించారు. తర్వాత గ్రామంలో వెలసిన కాళికాంభ కామటేశ్వరస్వామి ఆలయాన్ని కూడా సీఐ దర్శించుకున్నారు.


ఉష్ణోగ్రత సమాచారం

(గరిష్ఠం)
హిందూపురం : 37.0
పెనుకొండ : 39.0
మడకశిర : 37.0


సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

అపూర్వ సమ్మేళనం

మడకశిరరూరల్: మండల పరిధిలోని కదిరేపల్లి సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాలలో 1995 నుంచి 2000 సంవత్సరం వరకు 10వ తరగతి చదివిన విద్యార్థులు శనివారం పాఠశాలలో సమ్మేళనం నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు పాఠశాలలో కలుసుకోవడంతో సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు జ్ఞాపికలను అందజేసి సన్మానించారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

మడకశిరరూరల్: మండల పరిధిలోని వైబీహళ్లి గ్రామ సచివాలయం పరిధిలోని బుడ్డయ్యపాళ్యం, కరేసంగనహళ్లి గ్రామాల్లో ఆదివారం ఉదయం 7 గంటల నుంచి ఎమ్మెల్యే తిప్పేస్వామి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ కవిత, జిల్లా ఎస్సీసెల్ కార్యదర్శి మంజునాథ్ తెలిపారు. అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు. నాయకులు, వలంటీర్లు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

రేపు గోరంట్లలో...

గోరంట్ల: మండలంలోని మల్లాపల్లి పంచాయతీ పరిధిలోని కొత్తపల్లి, బూగనిపల్లి, మోట్రపల్లి గ్రామలల్లో సోమవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప తెలిపారు. ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 7 గంటల నుంచి కార్యక్రమం ప్రారంభమవుతుందని చెప్పారు.

జూదరుల అరెస్ట్

చిలమత్తూరు: మండలంలోని పలగలపల్లి పంచాయతీ కల్లుకుంట గ్రామ శివార్లలో శనివారం ఐదుగురు జూదరులను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసులు పేర్కొన్నారు. వారి వద్ద నుంచి రూ.3,650 నగదు, రెండు ద్విచక్ర వాహనాలు, రెండు సెల్‌ఫోన్లు సీజ్ చేశామన్నారు.